RNI APTEL/26/A4265

మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

## మేం అవినీతి పనులు చేస్తాం మీకు దమ్ముంటే మమ్మల్ని పట్టుకోండి చూద్దాం

- తీరు మారని సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది
- ఆ దస్తావేజు లేఖరి బరితెగించి........ కమిషన్లు దండుకుంటూ వున్న
- చోద్యం చూస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది
- కొత్త సబ్ రిజిస్ట్రార్ రావాలి అంటే ఆ దస్తవేజు లేకరి అనుమతి తప్పనిసరి
- ఒకవేళ పొరపాటున వచ్చారా ఇక అంతే సంగతులు
- సబ్ రిజిస్ట్రార్ లకు చుక్కలు చూపిన ఆ దస్తవేజు లేకరి
- అవినీతి పనులు ఎలా చేయాలో సబ్ రిజిస్ట్రార్లకు నేర్పించి తన వలలో వేసుకుని.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిని తన అరిచేతులో పెట్టుకుని శాసిస్తున్న వైనం
- అసలు ఆ దస్తావేజు లేఖరికు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎందుకు అంత ప్రాధాన్యత?

2

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి 01 | సంచిక 03 | సంపాదకుడు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ | గురువారం 18 జూన్ 2026 | పేజీలు : 8 | వెల 5-00

# తెలుగుదేశం పార్టీలో ఒక్క మగాడు రా బుజ్జి

- విలువలు కలిగిన నాయకుడు వేనాటి
- తెలుగుదేశం అంటే వేనాటి
- సతీష్ రెడ్డి అంటే తెలుగుదేశం
- సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి కష్టకాలంలో పెద్ద దిక్కుగా వున్న వేనాటి సతీష్ రెడ్డి
- పిలిస్తే పలికే నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి
- సూళ్లూరుపేట నియోజకవర్గంలో చెక్కు చెదరని వేనాటి వర్గం
- కార్యకర్తలకు అండగా వేనాటి సతీష్ రెడ్డి ఉండగా
- విలువలు విశ్వసనీయత కలిగిన నాయకుడు సతీష్ రెడ్డి
- చీమకు సైతం హాని చేయని కుటుంబం వేనాటి కుటుంబం
- ఎంతో మంది కార్యకర్తలకు రాజకీయ భిక్ష పెట్టిన వేనాటి కుటుంబం

**సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఎవరు అంటే ముందుగా గుర్తుకు వచ్చే పేరు వేనాటి కుటుంబ సభ్యులు అని ఠక్కున చెబుతారు సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు. అవమానాలు ఎదురైనా తమను నమ్మిన కార్యకర్తలకు వెన్నంటి నిలిచిన కుటుంబం వేనాటి కుటుంబం. స్వర్గీయ కీ. శే వేనాటి సుబ్బారెడ్డి దగ్గర నుంచి మహానేత వేనాటి మునిరెడ్డి, వేనాటి రామచంద్ర రెడ్డి,యువనేతలు వేనాటి సురేష్ రెడ్డి, వేనాటి సురేష్ రెడ్డి, వేనాటి సుమంత్ రెడ్డి లు దాకా తెలుగుదేశం పార్టీలో ఉండి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కి సూళ్లూరుపేట నియోజకవర్గంలో గట్టి కృషి చేసారు అన్నది అక్షర సత్యం. ఎన్నికలకు ఒక నెల ముందు కొన్ని అనివార్య కారణాల వల్ల పెద్దాయన వేనాటి రామచంద్ర రెడ్డి, ఆయన తనయుడు యువనేత వేనాటి సుమంత్ రెడ్డి ఇరువురు నేతలు కలసి తెలుగుదేశం పార్టీని వీడి అప్పట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీ లో చేరారు. ఎన్ని ఒత్తిళ్ళ వచ్చినా నమ్మిన సిద్ధాంతం కోసం విలువలు కోసం,కార్యకర్తల అభిస్టం మేరకు తెలుగుదేశం పార్టీ సోదరులు గా ముద్దుగా పిలుచుకునే యువ సోదరులు వేనాటి సురేష్ రెడ్డి, వేనాటి సతీష్ రెడ్డి లు ముఖ్యమంత్రి చంద్రబాబు మీద వున్న అభిమానంతో మంత్రి నారా లోకేష్ తో వున్న సన్నిహిత సంబంధాలు తో తెలుగుదేశం పార్టీలో ఉండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయానికి గట్టిగా కృషి చేశారు అన్నది సత్యం. వివరాలు లోకి వెళ్తే.....ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు, మహానేత వేనాటి మునిరెడ్డి తనయుడు, తెలుగుదేశం పార్టీ యువనేత,తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి, పిలిస్తే పలికే నాయకుడు, సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు అభిమాన నాయకుడు,మంత్రి నారా లోకేష్ కు అత్యంత ఆప్తుడు వేనాటి సతీష్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి అందిస్తున్న సేవలు గురించి ఈ వారం మీ అభిమాన జాతీయ తెలుగు వార పత్రిక మీతీర్పు లో ఈ వారం.......**



**మీతీర్పు(ఎడిటర్):**

గత 5 దశాబ్దాల రాజకీయ చరిత్ర ఆ కుటుంబం ది. మూడు తరాలుగా ఒకే పార్టీ ఒకే జెండా, ఒకే అజెండా గా ముందుకు సాగుతున్నారు ఆ కుటుంబ సభ్యులు. ఆ కుటుంబం పేరు చెబితే సూళ్లూరుపేట నియోజకవర్గంలో వున్న ప్రజలు జేజేలు పలుకుతారు. ఆ కుటుంబం పేరు చెప్పుకుని ఎంతో మంది రాజకీయ నాయకులు గా ఎదిగారు. నేడు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు గా చెబుతున్న వారిని సైతం చేరదీసి ఆశ్రయం కల్పించింది ఆ కుటుంబం. ఆ కుటుంబం మే వేనాటి కుటుంబం. వేనాటి కుటుంబం నుంచి మొదటి తరం రాజకీయ నేత వేనాటి సుబ్బారెడ్డి, రెండవ తరం రాజకీయ నేతలు గా రంగ ప్రవేశం చేసింది వేనాటి మునిరెడ్డి వేనాటి రామచంద్ర రెడ్డి. ముచ్చటగా మూడో తరం రాజకీయ నేతలు గా ముగ్గురు మొనగాళ్ళు వేనాటి సురేష్ రెడ్డి, వేనాటి సతీష్ రెడ్డి, వేనాటి సుమంత్ రెడ్డి లు.అయితే 2024 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలో వేనాటి రామచంద్ర రెడ్డి బలపరిచిన అభ్యర్థి డాక్టర్ పరసా రత్నం కు టిక్కెట్ దక్కకపోవడంతో వేనాటి రామచంద్ర రెడ్డి మరియు ఆయన తనయుడు వేనాటి సుమంత్ రెడ్డి తండ్రి మరియు తనయుడు తెలుగుదేశం పార్టీని వీడి అప్పట్టి అధికార పార్టీ వైస్సార్సీపీ లో అప్పట్టి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో చేరారు. కానీ మూడో తరం నాయకులు వేనాటి సురేష్ రెడ్డి, వేనాటి సతీష్ రెడ్డి అన్నదమ్ములు మాత్రం తెలుగుదేశం పార్టీలోనే వుండి తెలుగుదేశం పార్టీ విజయం కోసం గట్టిగా కృషి చేశారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ హయం నుంచి నేటి చంద్రబాబు నాయుడు వరకు వేనాటి కుటుంబం తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉండింది అన్నది అక్షర సత్యం. వేనాటి కుటుంబం కు సూళ్లూరుపేట నియోజకవర్గంలో బలమైన వర్గం వుంది. సూళ్లూరుపేట నియోజకవర్గంలో వేనాటి కుటుంబం చెబితే 20000 నుంచి 30000 ఓటర్లు వేసే పరిస్థితి. ముందు నుంచి వివాదాలకు దూరంగా ఉండే కుటుంబం వేనాటి కుటుంబం. తమని నమ్ముకున్న వారిని రాజకీయంగా అందలం ఎక్కించిన ఘనత చరిత్ర వేనాటి కుటుంబం ది. ఎవరు అవును అన్న కాదు అన్న చరిత్ర కలిగిన కుటుంబం వేనాటి కుటుంబం. చరిత్ర కు మారు పేరు వేనాటి కుటుంబం ది. తెలుగుదేశం పార్టీ అంటే వేనాటి ,వేనాటి అంటే తెలుగుదేశం పార్టీ అనే విధంగా రాజకీయాలు చేసే వారు వేనాటి కుటుంబం వారు. మునిరెడ్డి కార్యాలయం అంటారు ప్రజలు. మునిరెడ్డి కార్యాలయంలో అడుగు పెట్టారు అది ఎంత పెద్ద పని అయినా సరే నిరుపేద ప్రజలకు జరగవాల్సిందే. నిరుపేద ప్రజల చూపు మునిరెడ్డి కార్యాలయం వైపు గా వుండేది గతంలో పరిస్థితి. వేనాటి కుటుంబం వారు తన అనుచరులుకు కావచ్చు తన కార్యకర్తలకు కావచ్చు న్యాయ బద్దంగా (ప్రభుత్వ కాంట్రాక్టులు) ఆలా బతకమనే వారు తప్ప మీరు అడ్డదారులు తొక్కి (రేషన్ బియ్యం(దొంగ వ్యాపారం),గుట్కాలు, మట్టి దొంగతనం, గ్రావెల్ దొంగతనం, ప్రభుత్వ భూములను ఆక్రమించి,ఇలా అవినీతికి పాల్పడి పైకి రమ్మని ఏనాడు ప్రోత్సహించ లేదు వేనాటి కుటుంబం. అవినీతి పాల్పడే వారిని సైతం మునిరెడ్డి కార్యాలయంలోకి కూడా అడుగు పెట్టనివ్వరు వేనాటి కుటుంబం వారు. అవినీతి చేసి వచ్చినా మొహమాటం లేకుండా మీరు మా కార్యాలయం వైపు కన్నెత్తి కూడా చూడ కూడదు అంటూ హుకం జారీ చేసే వారు వేనాటి కుటుంబం వారు. అయితే తమని నమ్ముకున్న వారు కష్టాల్లో వుంటే కాకి తో కబురు పంపినా తమ దృష్టికి వచ్చినా రాకెట్ కంటే వేగంగా స్పందిచే వారు వేనాటి కుటుంబం వారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో రాజకీయ నేతలకు రాజకీయం నేర్పింది వేనాటి కుటుంబం. పదవులు కోసం, పనులు కోసం వెంపర్లాడని కుటుంబం సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఏ కుటుంబం అయినా వుంది అంటే ఆ కుటుంబం వేనాటి కుటుంబం మాత్రమే. తెలుగుదేశం పార్టీలో అవమానాలు పడుతూ వుంటే కార్యకర్తలు ఒత్తిడి తెస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాకు దేవుడు అంటూ తమ అనుచరులుకు తమను నమ్ముకున్న కార్యకర్తలను సముదాయించి సర్దిచెబుతున్నారు తప్ప ఏనాడు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా గళం విప్పని నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి. విదేశాల్లో విద్యను అభ్యసించి, కోట్లాది రూపాయల ఉపాధిని వదులుకుని, తన తాత, తన తండ్రి, తన చిన్నాన్న వారసత్వం ను పుణికి పుచ్చుకుని, ఈ నాటికి తెలుగుదేశం పార్టీ మీద అభిమానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ ముఖ్య అనుచరుడు గా, సతీష్ అన్నా నివ్వు కష్టకాలంలో ఉన్నావ్ నివ్వు ఒక చిన్న సందేశం(మెసేజ్) పంపు,నేను చూసుకుంటా నేను అండగా వుంటా, అంతా సన్నిహితంగా వున్న, ఈ రోజుకు సైతం నాకు పలానా పదవి కావాలి అని అడగని నేత వేనాటి సతీష్ రెడ్డి. మకుటం లేని మహారాజు కుటుంబం ను సైతం మద్రాస్ రాష్ట్రం లో ఉంచి కార్యకర్తల కోసం నియోజకవర్గాన్ని కనిపెట్టికుని, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాపు కాసిన వేనాటి కుటుంబం. ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని ఎమ్మెల్యే లు గా మంత్రిగా జడ్పీటీసీ లుగా, ఎంపీపీలుగా, ఎంపిటిసిలుగా సమితిలుగా, సర్పంచులుగా నిలబెట్టి గెలిపించుకున్న చరిత్ర వేనాటి కుటుంబం ది.పదవులు కోసం పోరాడకుండా ప్రజలు కోసం పార్టీ కోసం పోరాడే నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో (2019 నుంచి 2024) వరకు 5 సం!! కాలం ప్రజల మధ్య ఉండి, కార్యకర్తలు కు అందుబాటులో వుండి,తెలుగుదేశం పార్టీ జెండాను సూళ్లూరుపేట నియోజకవర్గంలో నిలబెట్టిన నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి. జగమంత కుటుంబం వేనాటి సతీష్ రెడ్డి ది. అచ్చం తాత వేనాటి సుబ్బారెడ్డి, తన తండ్రి వేనాటి మునిరెడ్డి లా రాజకీయ వారసత్వం ను పుణికి పుచ్చుకుని చక్కని వాక్ చాతుర్యం తో సూళ్లూరుపేట నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు వేనాటి సతీష్ రెడ్డి. చంద్రబాబు నాయుడు ను అప్పట్టి ప్రభుత్వం అరెస్ట్ చేసి జైలుకు పంపితే చంద్రబాబు నాయుడు కు బెయిల్ వచ్చే వరకు నియోజకవర్గ కేంద్రం అయినా సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నల్లని దుస్తులు ధరించి రోజుకు ఒక కార్యక్రమం వంతున నిరసన చెప్పట్టి శభాష్ అనిపించుకున్న నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి. అప్పటి ప్రభుత్వం లో కేసులను సైతం ఎదుర్కున్న నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి. కేసులు పెడితే పెట్టుకోండి నేను తగ్గేదే లే అనే విధంగా వ్యవహరించి తెలుగుదేశం పార్టీ పై తనకు వున్న అభిమానాన్ని ఘనంగా చాటుకున్న నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చుట్టం చూపులా వచ్చి పోయే నాయకులుకు తిష్ట వేసి సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రజల కోసం పోరాడిన వేనాటి సతీష్ రెడ్డి కి చాలా తేడా ఉందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. చీమకు సైతం హాని చేయని నేత వేనాటి సతీష్ రెడ్డి. తన ఆస్తులను పొగుట్టుకున్నారు తప్ప ఏనాడు అక్రమ సంపాదనకు ఆశ పడని నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి. విలువలు విశ్వసనీయత కలిగిన నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి అన్నది జగమెరిగిన సత్యం. సూళ్లూరుపేట నియోజకవర్గ కార్యకర్తలుకు పిలిస్తే పలికే నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి అని సూళ్లూరుపేట నియోజకవర్గంలో వున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు. అందుకే సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో మా నాయకుడు వేనాటి సతీష్ రెడ్డి ని ఒక్క మగాడు రా బుజ్జి అంటూ అభివర్ణిస్తున్నారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు వేనాటి వర్గీయులు వేనాటి కుటుంబ అభిమానులు.



## తెలుగుదేశం పార్టీ నేతను కలసిన యువనేత శ్రావణ్





**మీతీర్పు(సూళ్లూరుపేట) :**
కూటమి ప్రభుత్వం రెండు సం!! పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా, దొరవారిసత్రం మండల తెలుగుదేశం పార్టీ యువనేత ,తెలుగుదేశం పార్టీ అగ్రనేత వేనాటి సతీష్ రెడ్డి ముఖ్య అనుచరుడు యద్దల శ్రావణ్ సమావేశానికి వేనాటి సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు తన అనుచరులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తో కలసి పాల్గొన్నారు. ఈ సమావేశానికి హాజరైన తెలుగుదేశం పార్టీ యువనేత ,ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు, రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ ను మర్యాద పూర్వకంగా కలసి, రాజ్యసభ సభ్యుడు గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ ను యువనేత విజయ్ ఆప్యాయంగా పలకరించి పార్టీ పరిస్థితి పై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## దిశా సమావేశంలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి






**మీతీర్పు(నెల్లూరు):**,ఈరోజు జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించాను. కేంద్ర ప్రభుత్వంలో ప్రజల అభ్యున్నతికి ఎన్నో పథకాలు అందుబాటులో ఉన్నాయి. వాటిపై అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి అవగాహన పెంపొందించుకొని, క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలి. ప్రతి అర్హుడూ ఈ పథకాల ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల వినియోగం మరింత కీలకంగా మారింది. కేంద్రం అందిస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నెల్లూరు జిల్లాను రాష్ట్రంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడం మన అందరి లక్ష్యం.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఈశాన్య రాష్ట్ర ప్రజలకు ఉచిత న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు

**పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి**

**మీతీర్పు(పాకాల):**




తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల జూనియర్ సివిల్ కోర్టులో ఈశాన్య రాష్ట్ర ప్రజలకు ఉచిత న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు పాకాల మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్,పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి సోమవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అస్సాం, అరుణాచలప్రదేశ్, మణిపూర్, మేఘాలయ,త్రిపుర,మిజోరం,భూపాల్,సిక్కిం పై పేర్కొన్న రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచిత న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశామని పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.పూర్ణిమ దేవి అన్నారు.అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డాక్టర్ ఎన్ ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాలేపాటి లోకేష్

**మీతీర్పు(కావలి):**




ప్రజావైద్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ వైద్య నిపుణులు, లక్ష్యకుపైన వివిధ ఆపరేషన్స్ చేసి ఎందరో జీవితాలకు పునర్జన్మ ప్రసాదించిన డాక్టర్ చీ.ప్రభాకర్ నాయుడు 89వ జన్మదినం సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ కీర్తిశేషులు మాలేపాటి సుబ్బానాయుడు కుమారుడు మాలేపాటి లోకేష్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు ను కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుత్యాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మీకు నిండు నూరేళ్లు ప్రసాదించాలని, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యములతో, సుఖ సంతోషాలతో, మరెన్నో పుట్టినరోజు వేడుకలు ఆనందభరితముగా జరుపుకోవాలని ఆ భగవంతుడిని మాలేపాటి లోకేష్ కోరుకుంటూ.. డాక్టర్ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ఉ రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ఉ సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు నాయకులు బోట్లగుంట శ్రీహరి నాయుడు ,తదితరులు ఉన్నారు.

# మేం అవినీతి పనులు చేస్తాం మీకు దమ్ముంటే మమ్మల్ని పట్టుకోండి చూద్దాం

## తీరు మారని సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది

- **ఆ దస్తావేజు లేఖరి బరితెగించి........ కమిషన్లు దండుకుంటూ వున్న**
- **చోద్యం చూస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది**
- **కొత్త సబ్ రిజిస్ట్రార్ రావాలి అంటే ఆ దస్తవేజు లేకరి అనుమతి తప్పనిసరి**
- **ఒకవేళ పొరపాటున వచ్చారా ఇక అంతే సంగతులు**
- **సబ్ రిజిస్ట్రార్ లకు చుక్కలు చూపిన ఆ దస్తవేజు లేకరి**
- **అవినీతి పనులు ఎలా చేయాలో సబ్ రిజిస్ట్రార్లకు నేర్పించి తన వలలో వేసుకుని.....**
- **సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందిని తన అరిచేతులో పెట్టుకుని శాసిస్తున్న వైనం**
- **అసలు ఆ దస్తావేజు లేఖరికు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎందుకు అంత ప్రాధాన్యత...?**




**మీతీర్పు(సూళ్లూరుపేట) :**
సూళ్లూరుపేట పట్టణంలో వున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆ అవినీతి దస్తవేజు లేకరి వైఖరి వల్ల అవినీతి తాండవం ఆడుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ దస్తవేజు లేకరి కిరికిరి పనులు వల్ల ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి కంపు కొడుతోంది అని ప్రజలు మండిపడుతున్నారు. సూళ్లూరుపేట నటుడు బాలయ్య గా ముద్దుగా పిలుచుకునే ఆ అవినీతి దస్తవేజు లేఖరి చేసే అవినీతి పనుల వల్ల ఎంతో మంది రోడ్డున పడి విలవిలలాడుతున్నారు పాపం. నేరుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోకి వెళ్తే పనులు జరగడం లేదని ప్రజలు వాపోతున్నారు. అయ్యా గారి అవినీతి నిర్వహకం వల్ల ప్రతి పనికి ఓ రేటు పెట్టి ఇవ్వకుండా ఉంటె పని కోసం కాళ్ళు అరిగేలా తిరిగినా పని జరగడం లేదు అనేది ప్రజల నుంచి వస్తున్న ఆవేదన. అయ్యా గారి చెప్పిందే రేటు ఇవ్వకుండా వుంటే వేటు లా వుంది సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో పరిస్థితి. అనధికారికంగా ఒక అంకణం కు ఓ పదివేలు రూపాయలు పెట్టి దండుకుని అగ్రభాగం తాను తీసుకుని ఏదో చిల్లర ఆ కార్యాలయం లో పనిచేసే సిబ్బంది కి అందజేస్తున్నట్లు సూళ్లూరుపేట పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా అవినీతి పనులు చేస్తూ కోట్లాది రూపాయలను పొగువేసుకుని ముందుకు పోతున్నాడు ఆ అవినీతి దస్తవేజు లేఖరి. సూళ్లూరుపేట పట్టణంలో ఎక్కడ చూసినా ఆ దస్తవేజు లేఖరి అవినీతి ఆస్తులు కనిపిస్తాయి. పక్క రాష్ట్రంలో సైతం ఆ దస్తవేజు లేఖరికి కోట్లాది రూపాయలు ఆస్తులు కుడబెట్టి నేను అవినీతి పనులు చేస్తా నేను అక్రమంగా సంపాదిస్తా నన్ను పట్టుకునేది ఎవ్వరు నా పైనా దాడులు చేసే ధైర్యం అధికారులుకు ఉందా, నన్ను అడిగేది ఎవ్వరు అనే రీతిలో వ్యవహరిస్తూ అవినీతి పనులు చేస్తూ ముందుకు పోతూ వున్నారు ఆ అవినీతి దస్తవేజు లేఖరి. మీకు దమ్ము ధైర్యం ఉంటే నన్ను పట్టుకోండి చూద్దాం అంటూ జిల్లా అధికారులుకు సవాల్ విసురుతున్నాడు ఆ అవినీతి దస్తవేజు లేఖరి. ఆ దస్తవేజు లేఖరి పై సూళ్లూరుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులుకు మరియు సిబ్బందికి అంతా ప్రేమ ఎందుకు అన్నది కార్యాలయ అధికారులు కె ఎరుక...... మిగతా కథనం వచ్చే వారం....

# పేటలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన నిరసన కార్యక్రమం

**పాల్గొన్న వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి**

**ఎన్నికల్లో ఇచ్చినా హామీలను నెరవేర్చాలని కోరిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి**

**హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం**

**ప్రత్యేక ఆకర్షణగా కామిరెడ్డి రాజారెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తో కలసి**

**అడుగులో అడుగు వేసిన కామిరెడ్డి రాజారెడ్డి**

**నేను మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**వెంటే అని చెప్పకనే చెప్పిన కామిరెడ్డి రాజారెడ్డి**





**మీతీర్పు(నాయుడుపేట):**
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు, మాజీ మంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనల మేరకు నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమం నాయుడుపేట పట్టణంలో భారీ ఎత్తున జరిగింది. సీ.ఎస్. తేజ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు మాజీ సూళ్లూరుపేట నియోజకవర్గఎమ్మెల్యే,మాజీ తిరుముల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కిలివేటి సంజీవయ్య గారి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లు పైబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పెన్షన్, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, జాబ్ క్యాలెండర్ వంటి కీలక హామీలు ఇప్పటికీ అమలు కాలేదని అన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఆరోగ్యశ్రీ సేవలను ప్రైవేటీకరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చి, మరోవైపు ప్రజా రవాణాను ప్రైవేటుపరం చేసే చర్యలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని విమర్శించారు.

తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున అందజేస్తామని ప్రకటించి, అనంతరం లబ్ధిదారుల సంఖ్యను తగ్గించి ఒక్కో విద్యార్థికి రూ.13 వేలే జమ చేశారని, పట్టణాల్లో 12 అంకణాలు, గ్రామీణ ప్రాంతాల్లో 18 అంకణాల ఇంటి స్థలాలు ఇస్తామన్న హామీని కూడా విస్మరించారని ఆరోపించారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని, చంద్రబాబు ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా జనపోరుబాట కొనసాగుతోందని సంజీవయ్య స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టి భయపెట్టే ప్రయత్నాలు చేసినా వెనక్కి తగ్గేది లేదని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంట, సూళ్లూరుపేట నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాంత్ రెడ్డి,వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి,వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి, యువనేత వేనాటి సుమంత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, సీనియర్ నాయకులు తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, , రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి దేశిరెడ్డి మధు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జట్టి వేణు యాదవ్, నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి, నాయుడుపేట రూరల్ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, తడ మండల అధ్యక్షులు కెలివి ఆర్ముగం, పెల్లకూరు మండల అధ్యక్షులు ఓబ్బు వెంకటరత్నం, దొరవారిసత్రం మండల అధ్యక్షులు అల్లూరు రాహుల్ రెడ్డి, మునస్వామి నాయుడు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు....

# ఘనంగా మంత్రి నారాయణ జన్మదిన వేడుకలు






**మీతీర్పు (నెల్లూరు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ జన్మదిన వేడుకలు నెల్లూరులోని క్యాంపు కార్యాలయం,మరియు జిల్లా పార్టీ కార్యాలయం, డీఎస్సార్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అట్టహాసంగా జరిగాయి.- జిల్లా పార్టీ కార్యాలయంలో 69 కేజీల భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. మంత్రి సేవా గుణం, కార్యదక్షత, అభివృద్ధి దృక్పథాన్ని నేతలు కొనియాడారు, మంత్రి సతీమణి శ్రీమతి పొంగూరు రమాదేవి గారు కేక్ కట్ చేసి నారాయణ సైన్యం సభ్యులకు తినిపించారు. కార్యక్రమాల్లో గంటా రవితేజ, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, మేయర్ సుజాత అశోక్, అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రూప్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.డీఎస్సార్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ప్రత్యేకంగా జన్మదిన వేడుకలు నిర్వహించి 'థాంక్యూ నారాయణ సార్' అంటూ విద్యాదాతకు కృతజ్ఞతలు తెలిపారు.

మీతీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## కావలి హౌసింగ్ గోడౌన్‌లో భారీ కుంభకోణం

**విజిలెన్స్, పోలీస్ విచారణ జరపాలి: ఆర్డీఓకు వినతిపత్రం సమర్పణ**



**మీతీర్పు(కావలి):**
భారతీయ జనతా పార్టీ కావలి ఒకటవ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన సోమవారం నాడు కావలి ఆర్డీవో కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల వేదిక కార్యక్రమంలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కావలి హౌసింగ్ గోడౌన్ కేంద్రంగా సిమెంట్, స్టీల్ పంపిణీలో మరియు జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో ఊహించని స్థాయిలో అవినీతి, అక్రమాలు జరిగాయని, దీనిపై తక్షణమే విజిలెన్స్ మరియు పోలీసు విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల ఇళ్ల కోసం కేటాయించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను, మెటీరియల్‌ను గత ప్రభుత్వ పెద్దలు, కొందరు హౌసింగ్ అధికారులు కలిసి ఇష్టారాజ్యంగా దోచుకున్నారని మండిపడ్డారు.

కావలి హౌసింగ్ గోడౌన్ నుండి సిమెంటు బస్తాలు , స్టీలు మాయమయ్యాయని, దీనిపై హౌసింగ్ అధికారుల వద్ద స్పష్టమైన సమాధానం లేదని ధ్వజమెత్తారు.

గోడౌన్‌లో భౌతికంగా సిమెంట్ నిల్వలు లేకపోయినా, లబ్ధిదారులకు ఇచ్చినట్లు చూపిస్తూ సిమెంటు బస్తాలకు ఆన్‌లైన్‌లో తప్పుడు అప్రూవల్స్ ఇచ్చి రికార్డులను తారుమారు చేశారని ఆరోపించారు.

ఇళ్లకు కనీసం తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు లేకపోయినా అక్రమంగా ఫైనల్ బిల్లులు చేసేశారని, దీనివల్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అందిస్తున్న ?50 వేల నుండి ?75 వేల అదనపు ఆర్థిక సహాయాన్ని పేదలు కోల్పోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు వద్దన్నా నాసిరకం ద్వారబంధాలు ఇచ్చి, ఆ సొమ్మును వారి ఖాతాల నుంచే కట్ చేసుకున్నారని మండిపడ్డారు.

కేంద్ర ప్రభుత్వ ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) నిధులను దుర్వినియోగం చేస్తూ, నివాసయోగ్యం కాని నాసిరకం ఇళ్లను కట్టబెట్టిన అధికారులపై, కాంట్రాక్టర్లపై తక్షణమే పోలీసు కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పేద ప్రజల సొమ్మును దోచుకున్న ప్రతీ ఒక్కరిని చట్టం ముందు నిలబెట్టే వరకు, బాధితులకు న్యాయం జరిగే వరకు తాము పోరాడుతామని ఈ సందర్భంగా నేతలు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు,జనతా వారధి కావలి డివిజన్ ఇంచార్జ్ కుట్టు బోయిన బ్రహ్మానందం,ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు,యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపోతుల సాయికృష్ణ,పట్టణ కార్యదర్శి మట్ట మల్లికార్జున,యువ మోర్చా పట్టణ అధ్యక్షులు మేదరమెట్ల మణిదీప్,యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి దేవాండ్ల రాకేష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ తిరుపతిలో భాగస్వాములు అవ్వండి.

**కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.**




**తిరుపతి (మీతీర్పు)** స్వచ్ఛ తిరుపతి లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని కొర్లగుంట, సంజయ్ గాంధీ కాలనీ, వివేకానంద కూడలి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. కాలువల్లో, రోడ్ల పక్కన, కూడళ్ళలో చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. నగరంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటిస్తోందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయం చేసుకుని స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇచ్చి నగర పరిశుభ్రత కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ. ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, పారిశుధ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం

**కావలి పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**

**మీతీర్పు(కావలి):**
కావలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కావలి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో సుమారు 500 బైకులతో పాటు దాదాపు 2,000 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించారు.

ఈ సందర్భంగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ప్రజలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందలేదని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని ఆరోపించారు. నేడు ప్రజలు తాము చంద్రబాబుకు ఓటు వేసి మోసపోయామని బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. భారీ ఎత్తున జరిగిన ఈ నిరసన ర్యాలీ కావలి పట్టణంలో రాజకీయ చర్చకు దారితీసింది. ఈ కార్యక్రమంలో అన్ని మండలాలకు చెందిన వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గిరిజనుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





**మీతీర్పు(కావలి):**
గిరిజనుల ఆర్థికాభివృద్ధి కోసం ఎస్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, వారి సంప్రదాయ వృత్తులకు అవసరమైన పరికరాలు, ఉపాధి అవకాశాలను పెంచే వాహనాలు అందించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య కోరారు. సోమవారం కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామానికి చెందిన గిరిజనులతో కలిసి ఆయన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ ఉపాధి, జీవనోపాధికి సంబంధించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు అందితే తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని వివరించారు. గిరిజనులకు ప్రత్యేకంగా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంతో పాటు వారి వృత్తులకు అవసరమైన పరికరాలు, వాహనాలు అందించాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గిరిజనుల సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు

# కావలి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రజా దర్బార్ నిర్వహణ

- నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాల స్వీకరణ
- ప్రతి అర్జీని పరిశీలించి బాధితుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
- కొన్ని సమస్యలపై అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు
- ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని అభినందిస్తున్న ప్రజలు





మీతీర్పు(కావలి):ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి సత్వర పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు రెవెన్యూ, పింఛన్లు, గృహాలు, తాగునీటి సరఫరా, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం, సంక్షేమ పథకాల అమలు వంటి పలు అంశాలపై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యల తీవ్రతను బట్టి కొన్ని అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే నేరుగా ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధిగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం తన బాధ్యత అని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ప్రజల కష్టాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం వల్ల త్వరితగతిన పరిష్కార మార్గాలు కనుగొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రతిరోజూ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే సేవలను పలువురు ప్రజలు అభినందించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రజలు తమ పూర్తి మద్దతు, ఆశీర్వాదాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చూపుతున్న చొరవ నియోజకవర్గ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచుతోందని అభిప్రాయపడ్డారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## పుష్పసుగంధాల మధ్య వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామివారి పుష్పయాగ మహోత్సవం

**పది రకాల పుష్పాలు, మూడు రకాల పత్రాలతో దివ్యార్చన**

**భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తిన పుష్పయాగ వైభవం**



**తిరుపతి జిల్లా (మీతీర్పు)** కార్వేటినగరం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో సోమవారం నిర్వహించిన పుష్పయాగ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, భక్తి శ్రద్ధల నడుమ జరిగింది. పుష్పాల పరిమళాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, భక్తులు స్వామివారి దివ్యానుగ్రహాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఉత్సవమూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేసి విశేషంగా పూజలు సమర్పించారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ తులసి, చామంతి, మల్లె, గన్నేరు, కనకాంబరం, రోజా, తామర, కలువ, మొగలిరేకులు తదితర పది రకాల పుష్పాలు, మూడు రకాల పవిత్ర పత్రాలతో స్వామి, అమ్మవార్లకు పుష్పయాగం ఘనంగా నిర్వహించారు. పుష్పాల అలంకారంతో శోభాయమానంగా దర్శనమిచ్చిన ఉత్సవమూర్తులను దర్శించిన భక్తులు తన్మయత్వం చెందారు. బ్రహ్మోత్సవాలు, నిత్యకైంకర్యాలలో తెలిసీ తెలియక సంభవించిన



దోషాలకు ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారని, ఈ మహోత్సవం ద్వారా సమస్త దోషాలు నివృత్తి చెంది లోకక్షేమం, భక్తుల శ్రేయస్సు కలుగుతాయని ఆలయ అర్చకులు వివరించారు.

పుష్పయాగం అనంతరం స్వామి, అమ్మవార్లు గ్రామ వీధుల్లో విహరిస్తూ భక్తులకు మంగళదర్శనం ప్రసాదించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

**సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 37 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి శ్రీ తుషార్ డూడి,** IPS.



**చిత్తూరు (మీతీర్పు)** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి శ్రీ తుషార్ డూడి, ఆదేశించారు. "ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి". నల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి గారిని, నాన్-కేడర్ ఎస్పీ శ్రీ రాజశేఖర్ రాజు మరియు ఎాణూా చిత్తూరు శ్రీ జె.వెంకటనారాయణ కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. "ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం" అని ఎస్.పి గారు అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

"పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది," అని ఎస్.పి మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 37 ఫిర్యాదులు అందాయి.




# అధికారుల సమన్వయంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలు

## క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా పర్యవేక్షణ



**తిరుమల (మీతీర్పు)** వేసవి సెలవులు ముగిస్తుండటంతో పాటు రెండో శనివారం, ఆదివారం తోడవ్వడంతో తిరుమలకు భక్తులు గత మూడు రోజుల నుండి పోటెత్తారు. ఈ నేపథ్యంలో టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా సేవలు అందిస్తోంది.

వైకుంఠ క్యూ కాంప్లెక్స్ -1,2, నారాయణగిరి షెడ్లు బయట క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో అనునిత్యం పర్యవేక్షిస్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ:**

టీటీడీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, అన్న ప్రసాదం విభాగం డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర, ఆరోగ్య విభాగం డిప్యూటీ ఈవో శ్రీ సోమన్నారాయణ, రిసెప్షన్ డిప్యూటీ ఈవో శ్రీ భాస్కర్, శ్రీవారి సేవా విభాగం పర్యవేక్షకులు సీపీఆర్వో డాక్టర్ టి.రవి తో పాటు వివిధ కళ్యాణ కట్టలను ఆ విభాగాధిపతి శ్రీ రమాకాంత్, అశ్విని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్బారెడ్డి, భద్రతా విభాగం వీజీవో శ్రీ సురేంద్రలు తమ బృందాలతో క్యూలైన్లలో భక్తులకు తమ తమ విభాగాల అందిస్తున్న సౌకర్యాలను నిరంతరాయంగా పర్యవేక్షిస్తున్నారు.

**అన్న ప్రసాద విభాగం :**

క్యూలైన్లలో 29 పాయింట్లలో భక్తులకు అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నారు. ఒక్కో పాయింట్ దగ్గర నలుగురు మంది శ్రీవారి సేవకులు భక్తులకు అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.

**ఇంజనీరింగ్ విభాగం :**

అదేవిధంగా 37 పాయింట్లలో తాగునీటి కుళాయిలను ఇంజనీరింగ్ అధికారులు ఏర్పాటు చేశారు. ఇవి బాట గంగమ్మ వద్ద గల 69వ గేట్ నెంబర్ నుండి నారాయణ గిరి షెడ్ల వద్ద ఉన్న సర్వీస్ లైన్ గేట్ నెంబర్ 1 వరకు భక్తులకు అందుబాటులో ఉన్నాయి.

**ఆరోగ్య విభాగం:**

మరోవైపు టీటీడీ ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో క్యూలైన్లలో 49 పాయింట్లలో త్రాగునీటి డ్రమ్ములు ఏర్పాటు చేసి ఒక్కో డ్రమ్ము వద్ద ఇద్దరు సేవకులు సేవాలశీదిస్తారు.

Outside lines వద్ద శాశ్వత మరుగుదొడ్లతో పాటు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసి, వీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ పరిశుభ్రతకు పెద్ద పీట వేస్తున్నారు. అదేవిధంగా చెత్త పేరుకుపోకుండా నిమిషాల వ్యవధిలో చెత్తను తొలగించి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య సిబ్బంది విశేష కృషి చేస్తున్నారు.

**నిఘా మరియు భద్రత విభాగం:**

టీటీడీ విజిలెన్స్ విభాగం ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని అంచనా వేస్తూ ఎలాంటి





సమస్యలు తలెత్తకుండా భక్తులు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.

బాట గంగమ్మ గుడి సర్కిల్ నుండి పాచికాల్వ గంగమ్మ గుడి సర్కిల్ వరకు మరో 29 బ్లాకులను ఏర్పాటు చేయడంతో భక్తులు సౌకర్యవంతంగా, క్రమ పద్ధతిలో క్యూలైన్లలో వేచి ఉంటున్నారు.

ఒక్కో బ్లాకులో 150 మంది భక్తులు వేచి ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు, అదనపు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ఒక్కో బ్లాక్ వద్ద ఒక సెక్యూరిటీ గార్డుతో పాటు ఇద్దరు శ్రీవారి సేవకులు విధులు నిర్వహిస్తున్నారు.

**గుణాంకాలు :**

గత మూడు రోజుల్లో 2,42,894 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. శనివారం 92,830 మందికి టీటీడీ శ్రీవారి దర్శనం కల్పించగా, స్వామివారి కైంకర్యాల నేపథ్యంలో దర్శన సమయం తక్కువగా ఉన్నప్పటికీ ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయడంతో అత్యధిక సంఖ్యలో శుక్రవారం 74,636 మంది భక్తులు, గురువారం 75,428 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

మరోవైపు తిరుమలలో ఉన్న 5 యాత్రికుల వసతి సముదాయాల్లో భక్తులు వసతి పొందేందుకు వీలుగా టీటీడీ ఏర్పాట్లు చేసింది. ఈ ఐదు ప్రాంతాల్లో దాదాపు తొమ్మిది వేల లాకర్లు అందుబాటులో ఉన్నాయి.

భక్తులు తలనీలాలు సమర్పించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. గత మూడు రోజుల్లో 1,34,637 మంది భక్తులు తలనీలాలు సమర్పించడం విశేషం. తిరుమలలో ప్రధాన కల్యాణకట్టతో పాటు 11 మినీ కల్యాణకట్టలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. క్షురకులు భక్తులకు నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారు.

మరో పక్క భక్తులు సేవలో పోటు విభాగం, రవాణా, తదితరులు కూడా తమ విధులను నిరంతరాయంగా అందిస్తున్నారు.

టీటీడీ అధికారులు, సిబ్బంది, దర్శన క్యూలైన్లను నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ రాత్రింబవళ్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రమిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**- మద్యం సేవించి వాహనాలు నడిపిన 27 మందిపై కేసులు నమోదు**

**- ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 38 మందిపై చర్యలు**

**- మొత్తం రూ.2,81,400 జరిమానాలు విధించిన న్యాయస్థానం.**

**తిరుపతి జిల్లా : (మీతీర్పు)**

ఈ తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ గారి పర్యవేక్షణలో తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.

తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 27 మంది వాహనదారులను గుర్తించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అదేవిధంగా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యవహరించిన మరో 38 మందిపై కూడా కేసులు నమోదు చేశారు.

వాహన తనిఖీల సందర్భంగా పట్టుబడిన 27 మంది నిందితులను గౌరవ ప్రథమ ప్రత్యేక న్యాయ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతిలో హాజరుపరచగా, గౌరవ న్యాయమూర్తి శ్రీమతి ధనలక్ష్మి గారు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 2,70,000 జరిమానా విధించారు.

అలాగే, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన 38 మందికి ఒక్కొక్కరికి రూ. 300 చొప్పున మొత్తం రూ. 11,400 జరిమానా విధించారు.

ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశముందని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై జిల్లా వ్యాప్తంగా నిరంతర ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# పెండింగ్లో ఉన్న పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలి: ఏఐటీయూసీ డిమాండ్



**కుత్బుల్లాపూర్ :**
నిజాంపేట్ సర్కిల్ కార్మికులకు వర్షాకాల కిట్లు తక్షణమే అందజేయాలి నిజాంపేట్: నిజాంపేట్ సర్కిల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ఏడు నెలలుగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ బకాయిలను వెంటనే జమ చేయాలని, ప్రతి సంవత్సరం అందించే వర్షాకాల కిట్లను ఆలస్యం చేయకుండా పంపిణీ చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎంసీ, నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ షాబీర్ అలీకి ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏఐటీయూసీ మున్సిపల్ రంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ప్రతి ఏడాది కార్మికులకు అందించే వర్షాకాల కిట్లో భాగంగా రెయిన్కోట్, సబ్బులు, నూనె, గ్లౌజులు, యూనిఫాం దుస్తులు, చెప్పులు తదితర సామగ్రిని వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గత ఏడు నెలలుగా పీఎఫ్ బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని కోరారు. గత నెల కార్మికుల వేతనాల్లో కోత విధించారని, ఆ సమస్యను కూడా వెంటనే సరిదిద్దాలని నాయకులు అధికారులను కోరారు. కార్మికుల సంక్షేమం పట్ల యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించి వారి హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నకంటి దస్తగిరి, బక్క మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి ఫీల్డ్ అసిస్టెంట్లు,సాంకేతిక సహాయకులపై చర్యలు తీసుకోవాలి: సీపీఎం



**గద్వాల్ /ప్రజావారధి:**
ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు ఎదు ర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక సహాయకులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కూలీలకు ఆధార్ అనుసంధానం, ఆధార్ ధ్రువీకరణ, జాతీయ చెల్లింపు వ్యవస్థ అనుసంధానం, ఈ–కేవైసీ వంటి ప్రక్రియలు పూర్తి కాకుండానే కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లు, సాంకేతిక సహాయకులు పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. దీంతో పనులు చేసిన కూలీలకు వేతనాలు ఖాతాల్లో జమ కాక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పలువురు కూలీల వేతనాలు రద్దయిన బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని, కొత్త ఖాతాలను నమోదు చేసుకునేందుకు ప్రయత్నిస్తే సంబంధిత సాంకేతిక సదుపాయాలు లేవని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. అలాగే ఆధార్ కార్డుల్లో ఉన్న చిన్నపాటి తప్పుల కారణంగా కూడా వేతనాల చెల్లింపులు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయాల్లో వేతనాలు జమ అయినట్లు నమోదవుతున్నప్పటికీ, కూలీల బ్యాంకు ఖాతాల్లో మాత్రం నగదు అందడం లేదని తెలిపారు. కొంతమంది కూలీల జాబ్ కార్డులు కూడా కారణం లేకుండా నిలిపివేయబడుతున్నాయని ఆరోపించారు. ఉపాధి హామీ పథకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పేద కుటుంబాల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరినట్లు ఉప్పేర్ నరసింహ తెలిపారు. కూలీలు చేసిన పనికి సంబంధించిన వేతనాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కర్రల పంపిణీ.. -స్వీట్లు అందజేసిన రాకేష్ జైస్వాల్**



**హైదరాబాద్ :**
కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మూసారాంబాగ్ టీవీ టవర్ సమీపంలోని ప్రభుత్వ బాలుర అంధుల పాఠశాలలో దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు నడక కర్రలను పంపిణీ చేసి, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా రాకేష్ జైస్వాల్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని అవసరమైన వారికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులతో మమేకమైన నాయకులు వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్ యాదవ్, బాలాజీ సింగ్, సందీప్ జైన్, వెంకట్ రెడ్డి, రవికాంత్, అమిత్, రోషన్, సాయిరామ్, శరత్తో పాటు పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# ఘనంగా చంద్ర ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులు గౌడ్ జన్మదిన వేడుకలు

**తిప్పర్తి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**ఘనంగా మోటార్ బైక్ ర్యాలీ**

**పేదల పెన్నిధి సైదులు గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు పాల్ రెడ్డి రవీందర్ రెడ్డి**





**మాడుగుల పల్లి :**
బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చంద్ర ఫౌండేషన్ చైర్మన్ తండు సైదులు గౌడ్ జన్మదిన వేడుకలు తిప్పర్తి మండల కేంద్రంలో సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు తండు నరసింహ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పాల్ రెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కందుల లక్ష్మయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాల్ రెడ్డి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు తండు నరసింహ గౌడ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తండు సైదులు గౌడ్ కులమతాలకు అతీతంగా నిరంతరం ప్రజాసేవలో కొనసాగుతున్నారని కొనియాడారు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు, ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి రూపంలో, అలాగే పలు గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలకు సొంత నిధులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పేదల పెన్నిధిగా నిలిచారని ప్రశంసించారు,సైదులు గౌడ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు,

**భారీగా తరలివచ్చిన నాయకులు,కార్యకర్తలు**

ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిస్టవాడ సైదులు,ఉద్యమకారుడు శ్రీనివాస్, గౌడ సంఘం జిల్లా నాయకులు జేరిపోతుల జానయ్య గౌడ్, గుర్రం మాధవరెడ్డి, బైరగోని శ్రీనివాస్ గౌడ్, వెలగపల్లి శ్రీనివాస్, మామిడాల సర్పంచ్ కొత్తపల్లి, తగుళ్ల శ్రీను, కొల్లు నాగయ్య, పల్లె శేఖర్, ఉపసర్పంచ్ బుల్లెదు శరత్ బాబు, వెంకన్న గౌడ్, గుండు రవి, దుప్పలపల్లి సైదులు, గురులింగం,వార్డు సభ్యులు విజయ్, జ్యోతి, నాగయ్య, కొత్తపల్లి రమేష్, కొత్తపల్లి విజయ్, మాజీ సర్పంచులు కృష్ణ యాదవ్, మారబోయిన వెంకన్న గౌడ్, నాయకులు నక్కరబోయిన శ్రీను, శివాలయం మాజీ చైర్మన్ అంతటి చెన్నకేశవ గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ అబ్బగోని చెన్నకేశవ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి గౌడ్, యాపలగూడెం సర్పంచ్ నక్క జ్యోతి సైదులు గౌడ్, ఉపసర్పంచ్ బిక్షం యాదవ్, ఎం సి యాదవ్, పాలడుగు రాంబాబు, కొండేటి అంజి, సాయితేజ, కాశీమల్ల నితిన్, అన్నపురి మనోజ్, అంకం నాగేష్, సురేష్, గొంగటి వెంకటేశం, కొత్తపల్లి రవి, గద్దల బూసి, గజ్జ లింగయ్య యాదవ్, కొడతల లచ్చయ్య, శిరసు బిక్షంలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చంద్ర ఫౌండేషన్ సభ్యులు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మాజీ సర్పంచ్ వడ్ల నగేష్ చారి

**-భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలి - అధికారులకు సూచన**







**యాదాద్రి :**
తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని నిజాంపేట్ మాజీ సర్పంచ్ వడ్ల నగేష్ చారి, మాజీ కోఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, చిలువేరు ప్రభాకర్ రెడ్డి, ముక్క దేవేందర్ గుప్తా భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు స్వీకరించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం వారు ఆలయ పరిసరాలను సందర్శించి భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వడ్ల నగేష్ చారి యాదాద్రి క్షేత్రం దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఆలయ పునర్నిర్మాణం తర్వాత యాదాద్రి ఖ్యాతి మరింత పెరిగిందని, ఫలితంగా ప్రతి ఏడాది భక్తుల రద్దీ గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. ప్రత్యేక పర్వదినాలు, వారాంతాలు, సెలవు దినాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో కొండపైకి వెళ్లే మార్గాల్లో, పార్కింగ్ ప్రాంతాల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు లేకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు యాదాద్రికి వస్తున్న నేపథ్యంలో వారికి అవసరమైన వసతి, తాగునీరు, పరిశుభ్రత, పార్కింగ్, రవాణా తదితర సౌకర్యాలను మరింత విస్తరించాలని కోరారు. ముఖ్యంగా భక్తులకు సరైన మార్గదర్శక సూచనలు అందించేందుకు సమాచార కేంద్రాలు, సహాయక బృందాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. యాదాద్రి దేవస్థానం అభివృద్ధికి అధికారులు, సిబ్బంది, భక్తులు సమన్వయంతో పనిచేస్తే ఆలయం మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అభిప్రాయపడ్డారు. భక్తుల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, రద్దీ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, చిలువేరు ప్రభాకర్ రెడ్డి, ముక్క దేవేందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. యాదాద్రి క్షేత్రం దేశంలోనే అత్యుత్తమ ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు.

# మానవ సేవే మాధవ సేవ.. వృద్ధాశ్రమంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**-రవణం స్వామినాయుడు జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించిన చిరంజీవి యువత**



**గద్వాల్**
దానాల్లోకెల్లా అన్నదానం మహాదానమనే సూక్తిని ఆచరణలో చూపిస్తూ అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామినాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా చిరంజీవి యువత ఆధ్వర్యంలో కర్నూలు బి క్యాంప్లోని వృద్ధాశ్రమంలో సోమవారం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. తాలూకా అధ్యక్షుడు జి. శివరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధ మహిళలు, పురుషులకు ప్రేమతో భోజనాలు వడ్డించి వారి ఆశీర్వాదాలు పొందారు. వృద్ధుల మధ్య కూర్చొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆశ్రమంలో ఆప్యాయ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జి. శివరామయ్య మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సేవా భావం, అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామినాయుడు మార్గదర్శకత్వం తమకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నిజమైన జన్మదిన వేడుకలకు అర్థం వస్తుందని పేర్కొన్నారు. అందుకే స్వామినాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ చైర్మన్, మాజీ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యుడు యండీ నిషాక్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వృద్ధులకు స్వయంగా భోజనం వడ్డించి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా యండీ నిషాక్ మాట్లాడుతూ తల్లిదండ్రుల సేవకు మించిన పుణ్యం లేదన్నారు. మన సంస్కృతి “మాతృదేవో భవ, పితృదేవో భవ” అని బోధిస్తోందని గుర్తు చేశారు. వృద్ధులను గౌరవించడం, వారి అవసరాలను గుర్తించడం, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. నేడు మనం చేసే చిన్న సహాయం కూడా వారి జీవితాల్లో ఆనందాన్ని నింపుతుందని అన్నారు. ఆశ్రమంలోని వృద్ధులు నిర్వాహకుల సేవా భావాన్ని అభినందించారు. తమ వద్దకు వచ్చి స్వయంగా భోజనం వడ్డించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పలువురు వృద్ధులు భావోద్వేగానికి గురై జి. శివరామయ్యతో పాటు కార్యక్రమ నిర్వాహకులను ఆశీర్వదించారు. “అన్నం పెట్టే చేయి ఎప్పుడూ పైకే ఉంటుంది” అంటూ వారి సేవా తత్వాన్ని కొనియాడారు. సమాజంలో సేవా కార్యక్రమాల పట్ల యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ అన్నదాన కార్యక్రమం వృద్ధులకు ఆత్మీయతను పంచడమే కాకుండా యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించేలా సాగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత సభ్యులు, అభిమానులు, స్థానిక ప్రముఖులు, సేవా కార్యక్రమాలకు మద్దతు ఇచ్చే పలువురు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను వృద్ధాశ్రమ నిర్వాహకులు అభినందించారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## జూన్ 24 న "కళ్యాణమస్తు" సామూహిక వివాహాలు

**18 జంటలకు ఉచితంగా పెళ్ళిళ్లు**

**ప్రెస్ క్లబ్ లో సామూహిక వివాహాల పోస్టర్ ఆవిష్కరణ**



**హనుమకొండ :**
శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న "కళ్యాణమస్తు" సామూహిక వివాహల పోస్టర్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివానందమూర్తి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీ చంద్ మాట్లాడుతూ.. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలిచి యువతకు వివాహాలు జరిపించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 24న ఉదయం 8 గంటల నుంచి సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు వివాహం చేసుకోవాలనుకునే వధూవరులకు 18 సంవత్సరాలు నిండి ఉండాలని అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన జంటలు ట్రస్ట్ ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం బి. సాయి నారాయణ ట్రస్టీ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. వివాహ వేడుకలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించి వధూవరులకు అవసరమైన వస్తువులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మా దారపు సదాశివుడు, గాందే ఉమాశంకర్, రేపాల రామచందర్, లాయాక్, మంతెన వెంకట రమణ, కైరిక రవీందర్ జి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయానికి ప్రజలు సహకరించాలని కోరారు. మరిన్ని వివరాలకు 98484 23133, 98498 2199, ఫోన్ నెంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## రెండేళ్ల కాలయాపన చాలు...

**-పేదల సామాజిక పింఛన్లు వెంటనే ఇవ్వండి**

**-ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర**



**కాకినాడ :**
జగ్గంపేట నియోజకవర్గంలో పేదల కష్టాలను వివరిస్తూ పాలకులను, అధికారులను నిలదీసిన పాటంశెట్టి సూర్యచంద్ర.పింఛన్లు రాక అవస్థలు పడుతున్న బాధితులు బూరుగుపూడి, మరికొన్ని గ్రామంలో సూర్యచంద్రను కలిసి తమ కష్టాలను చెప్పి తమ సమస్య పరిష్కరించాలని కోరడంతో బాధితులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చే వరకు పేదలకు పింఛన్లు, ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో వచ్చే విధంగా పేదల పక్షాన పోరాడుతామని సూర్యచంద్ర స్పష్టం చేశారు.ఎన్నికల ముందు రంగురంగుల అబద్ధాలు చెప్పి, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్నా పేదలకు సామాజిక పింఛన్లు అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పాటంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. జగ్గంపేట నియోజకవర్గంలో పింఛన్లు అందక నానా అవస్థలు పడుతున్న వృద్ధులు, వితంతువులు, వికలాంగుల బాధలు, కష్టాలు ప్రభుత్వానికి వివరించారు.స్థానిక ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వం ప్రజలను నిలువునా వంచించారన్నారు.ఎన్నికల ప్రచారంలో ప్రతీ పేదవాడికి పింఛన్ ఇస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్నారని గెలిచాక రెండేళు గడుస్తున్నా అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని లబ్ధిదారుల పొట్టగొడుతూ, నిస్సిగ్గుగా విజయోత్సవాలు జరుపుకోవడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి:జంగిలి వెంకటరత్నం



**అన్నపురెడ్డిపల్లి :**
అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలో జానకీపురం గ్రామంలో పలువురు పేద బీసీ పోడు సాగుదారులు అనేక సంవత్సరాల నుండి పలు రకాల పంటల సాగు చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు.2012 సంవత్సరంలో సర్వే చేసి సర్వే పత్రాలు కూడా ఇచ్చారు. కానీ ఇంత వరకు పోడు పట్టాలు ఇవ్వలేదు. సోమవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి తహశీల్దార్ స్వర్ణ కు పోడు పట్టాలు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ జానకీపురం గ్రామంలో పలువురు ముతరాశులు, యాదవులు గత 15 సంవత్సరాల నుండి పోడు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయిన పట్టాలు లేక అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు. వారందరికీ ప్రభుత్వం పోడు పట్టాలు ఇచ్చి వారి ఆర్థికాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగానబోయిన వెంకటేశ్వర్లు, నూనె కోటయ్య, కొమరబోయిన కృష్ణయ్య పాల్గొన్నారు.

## నత్తనడకన కోనసగుత్తున్న అన్నపరెడ్డిపల్లి రోడ్డు నిర్మాణ పనులు

**అన్నపురెడ్డిపల్లి,**
అన్నపరెడ్డిపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఫోర్ లైన్ పనుల్లో భాగంగా 13 మీటర్ల నిర్మాణం లో కొనసాగుతున్నా. రోడ్డు పనులలో సదురు కాంట్రాక్టర్ కంకర వేసి నెలలు గడుస్తున్న పనులను ఆపి వేశారు. వాహనదారులు, స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు దుమ్మూ ధూళితో, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలూ కనిపించనంతగా దుమ్ము లేవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ప్రజలు శ్వాస కోస వ్యాధితో భారీన పడే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై దుమ్ము లేవకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయం పై సదరు కాంట్రాక్టర్ ని వివరణ కోరగా తమకు బిల్లులు కావడం లేదని అందువల్లే మధ్యలోనే పని ఆపేశామని అంటున్నారు.

# ఘనంగా అధిక జ్యేష్ఠ మాస అమావాస్య వేడుకలు

**-శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయంలో విశేష పూజలు**

**- భక్తులకు అన్నప్రసాద వితరణ**







**ఉప్పల్ :**
అధిక జ్యేష్ఠ మాస అమావాస్య సందర్భంగా ఉప్పల్లోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయంలో అమ్మవారికి విశేష పూజలు, ప్రత్యేక ఆరాధనలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, అష్టోత్తర శతనామ పూజలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. పుష్పాలతో సుందరంగా అలంకరించిన అమ్మవారి దర్శనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన పూజా కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. భక్తులు తమ కుటుంబాల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాభివృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించారు.పూజా కార్యక్రమాల అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన వందలాది మంది భక్తులకు ప్రేమతో ప్రసాదాన్ని అందజేశారు. అన్నదానం మహాదానంగా భావిస్తూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు క్రమశిక్షణతో ప్రసాదాన్ని స్వీకరించి నిర్వాహకులను అభినందించారు.అధిక జ్యేష్ఠ మాస అమావాస్య సందర్భంగా నిర్వహించిన ఈ విశేష పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తుల ఆధ్యాత్మిక భావాలను మరింత పెంపొందించిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని, రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణం అంతటా భక్తి పారవశ్యం నెలకొనగా, అమ్మవారి కృప అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో దేవాలయ సభ్యులు, స్థానిక భక్తులు విశేషంగా సహకరించారు. ఉప్పొజి బలవంత చారి, శ్రీను, మధు, పవన్, చోల్లేటి, శ్రీధర చారి, పాలేర్ల గోపి, పాలకూర్ల శ్రీను, తీగ విట్టల్ రావు, శామీర్పేట హనుమంత్ రెడ్డి, మండుముల అంజిరెడ్డి, మామిళ్ల మల్లేష్, కృష్ణారెడ్డి, గొంది ప్రశాంత్ రెడ్డి, జగన్, నర్సింహా రెడ్డి, అభిరామ్, గుమిడెల్లి నర్సింగ్ రావు, బూతుకూరి సాయి కుమార్ గౌడ్, నవీన్, ముదుగొండ రావి, ప్రవీణ్ రెడ్డి, నర్సింహా రావు, కొత్తకొండ రమేష్, తురాయి దాస్, మహేష్, బిక్షపతి, రామ్ ప్రకాష్, గోపి చారి, పసుపునేటి రమేష్, వెంకటయ్య, కుమార్, భాస్కర్ చారి, నవీన్ గౌడ్, రాజు, సందీప్, మహేష్ కుమార్, ప్రశాంత్ కుమార్, పవన్ కుమార్, భవాని శంకర్, సంతోష్ కుమార్, లక్ష్మణ్, బంటి, శ్రీను, శ్రీనివాస్ గౌడ్, గణేష్ గౌడ్, యది గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతోంది

**-బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్న ఎంపీ మల్లు రవి**



**వనపర్తి) :**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకొచ్చిందని మహిళలు అభిప్రాయ పడినట్లు ఎంపీ మల్లు రవి తెలిపారు. వనపర్తి కొత్త బస్టాండ్లో బస్సు ప్రయాణికులతో మాట్లాడిన ఆయన, పథకం అమలుపై మహిళల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న మహిళలను ఉద్దేశించి "ఉచిత బస్సు పథకం ఎలా ఉంది? మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా?" అని ఎంపీ ప్రశ్నించారు. దీనికి స్పందించిన మహిళలు, పథకం ప్రారంభ దశలో కొంత ఇబ్బంది ఎదురైనా ప్రస్తుతం బస్సుల సంఖ్య పెరగడంతో ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల తమకు గణనీయమైన ఆర్థిక భారం తగ్గిందని, ప్రతినెలా ప్రయాణ ఖర్చుల రూపంలో మిగిలే డబ్బును కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటున్నామని చెప్పారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, వైద్యం తదితర అవసరాల కోసం తరచూ ప్రయాణించే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన మహిళలకు ఇది గొప్ప ఊరటనిచ్చిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిర్ణయం మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతోందని అభిప్రాయపడ్డారు.మహిళల అభిప్రాయాలను విన్న ఎంపీ మల్లు రవి, ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి కట్టుబడి ఉందన్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకం తమ కుటుంబాలకు ఎంతో మేలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వపు వనపర్తి ఆర్టీసీ డిపో జాతీయ మజ్దూర్ సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు బి. కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సతీష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. మహిళలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్న ఎంపీ మల్లు రవి చర్యను పలువురు అభినందించారు.

## సర్ ప్రక్రియలో బిఎల్ఏ-2లు కీలకంగా వ్యవహరించాలి

**-అలసత్వం వహిస్తే పరిపాలనకు ఇబ్బందులు తప్పవు: డిసిసి చీఫ్ శివసేన రెడ్డి**





**వనపర్తి:**
కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా పునఃసమీక్ష ప్రక్రియలో బిఎల్ఏ-2 సభ్యులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి కీలక బాధ్యతలు నిర్వర్తించాలని వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించినా పరిపాలనా వ్యవస్థకు ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆయన హెచ్చరించారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా, పట్టణ, మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన పట్టణ, మండల అధ్యక్షులకు దిశానిర్దేశం చేస్తూ పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కార్యకర్తను కలుపుకుని ముందుకు సాగాలని, పార్టీ బలోపేతానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందని, ఎలాంటి విభేదాలు ఉన్నా వాటిని పక్కనపెట్టి ఐక్యంగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా పునఃసమీక్ష కార్యక్రమంలో బిఎల్ఏ-2 సభ్యులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని అన్నారు. ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పనిచేయాలని సూచించారు.త్వరలోనే బీసీ, ఎస్టీ, మైనార్టీ, మహిళ, విద్యార్థి విభాగాల అధ్యక్షుల నియామకాలు చేపట్టనున్నట్లు శివసేన రెడ్డి వెల్లడించారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అన్ని వర్గాలకు ప్రాధాన్యం కల్పిస్తూ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయనున్నట్లు చెప్పారు,భవిష్యత్తులో జరిగే ఏ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీకి అనుకూల ఫలితాలే వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ, మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన ఆదరణ మళ్లీ పునరావృతం అవుతుందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు.ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తున్నాయని ఆరోపించిన ఆయన, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే వాటిని ఖండిస్తూ వాస్తవాలను ప్రజలకు వివరించాలని అన్నారు.అనంతరం కొత్తకోట పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులతో పాటు మదనపురం మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి ప్రజల్లో కాంగ్రెస్ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని వారికి సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఐ. సత్యరెడ్డి, కోళ్ల వెంకటేష్, శరవంద, మన్యం, బి. కృష్ణ, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, సహదేవ్, దయాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, విష్ణు ముదిరాజ్, రవికిరణ్, బోయెజ్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, ఓటరు జాబితా పునఃసమీక్ష, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## గృహాల మధ్యలో స్మశాన వాటిక ఏర్పాటు చేయొద్దు



**చీరాల మీతీర్పు :** ఇళ్ల మధ్యలో స్మశాన వాటిక ఏర్పాటు విషయంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం చీరాల పట్టణం లోని ఐక్య నగర్ గ్రామానికి చెందిన ప్రజలు సోమవారం కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై వారి సమస్యను కలెక్టర్ కు అర్జీ ద్వారా అందించారు. ఇటీవల ఐక్య నగర్ వద్ద స్మశాన వాటికకు సంబంధించి ప్రభుత్వం భూమి కేటాయించిందని అధికారులు ఇళ్ల మధ్యలో ఓ స్థలం నందు కర్రలు బాతి స్మశానవాటిక హద్దులు ఏర్పాటు చేశారు. ఈ విషయంపై గ్రామస్తులందరిలోనూ ఆందోళన రేగింది. గ్రామంలో ఇళ్ల మధ్యలో ఈ స్మశాన వాటికను ఏర్పాటు చేస్తే ఊరంతా ప్రతిరోజు బిక్కు బిక్కు మంటూ ఉండాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు వంద మందికి పైగా కలెక్టర్ కార్యాలయం వద్దకు వచ్చి వారి సమస్యను కలెక్టర్ కు తెలిపారు. స్మశాన వాటిక తమ గ్రామానికి అవసరమే కానీ ఇళ్ల మధ్యలో కాకుండా ఊరికి ఒక కిలోమీటర్ దూరం నందు గ్రామ శివారులో ప్రభుత్వ భూమి నందు ఏర్పాటు చేయాలని ఐక్య నగర్ ప్రజలు జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. తమ సమస్యను ప్రభుత్వం సానుకూలంగా స్వీకరించి మా ఐక్య నగర్ గ్రామస్తులకు న్యాయం చేయాలని గ్రామస్తులు అధికారులకు విన్నవించారు

## 10 ప్రత్యేక బృందాలతో నిందితుల ఆచూకీ కోసం గాలింపు



**బాపట్ల మీతీర్పు:** బాపట్ల – అప్పికట్ల రైల్వే స్టేషన్ ల మధ్య సర్కార్ ఎక్స్ప్రెస్ లోని ఎస్3, ఎస్6 భోగిలలో అపరిచిత వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన విదితమే. చోరీ జరిగిన ఘటన స్థలాన్ని సోమవారం ఉదయం జిల్లా ఎస్పి బి.ఉమామహేశ్వర్ పరిశీలించారు. ట్రైన్ ఆగిన ప్రదేశాన్ని, దుండగులు తప్పించుకొని పొలాల గుండా పారిపోయిన మార్గాన్ని పరిశీలించారు. భౌతిక సాక్షాధారాలు సేకరిస్తున్న నిపుణుల బృందానికి పలు సూచనలు చేశారు. పరిసర గ్రామాలు, నిర్మానుష్య ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని, అనుమానితులు ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా విచారించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం అర్ధరాత్రి 1.10 గంటల సమయంలో చెన్నై నుండి విజయవాడ వైపు వెళ్తున్న సర్కార్ ఎక్స్ప్రెస్ లో కొంతమంది గుర్తు తెలియని దుండగులు అప్పికట్ల రైల్వే స్టేషన్ సమీపంలోని కెబి పాలెం ప్రాంతం దగ్గరలో చైన్ లాగి.. ట్రైన్ ను అపి దోపిడీకి పాల్పడే ప్రయత్నం చేశారన్నారు. ట్రైన్ ఆగగానే ట్రైన్ లో విధులలో ఉన్న ఎస్కార్ట్ సిబ్బంది, రైల్వే సిబ్బంది వెంటనే అప్రమత్తంగా వ్యవహరించి అప్పికట్ల స్టేషన్ మాస్టర్ కు సమాచారం అందించడం జరిగిందన్నారు. స్టేషన్ మాస్టర్ నుండి వచ్చిన సమాచారం మేరకు వెంటనే ట్రైన్ ఆగి ఉన్న ప్రాంతానికి ఏఆర్ సిబ్బంది చేరుకున్నారన్నారు. ఆ సమయంలో దోపిడీకి పాల్పడుతున్న దుండగులపై 9 రౌండ్ల కాల్పులు జరపడం జరిగిందన్నారు. పోలీస్ ఫైర్ తో దుండగులు ప్రాణభయంతో అక్కడ నుండి పారిపోయారన్నారు. వెంటనే పోలీస్ సిబ్బంది, రైల్వే సిబ్బంది, సమీప గ్రామాల్లోనూ విస్తృత తనిఖీ చేశారన్నారు. సుమారు 7 కంటే ఎక్కువ మంది ఈ దోపిడీ ప్రయత్నంలో పాల్గొన్నట్లు ప్రాథమిక సమాచారం ఉందన్నారు. వీరి ఆచూకీ కోసం మొత్తం 10 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. వీరు సమీప గ్రామాలలో, రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాలతో పాటు అనుమానిత ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఒక అనుమానితుడిని కూడా బాపట్ల టౌన్ పరిసరాల్లో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారన్నారు. నిందితుల ఆచూకీ కోసం విస్తృతంగా గాలింపు నిర్వహిస్తున్నామన్నారు

## మా గ్రామ సమస్యలు పరిష్కరించండి




**కర్లపాలెం మీతీర్పు :** మా గ్రామంలో సమస్యలు పరిష్కరించా లంటూ సోమవారం కర్లపాలెం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పేరలి గ్రామానికి చెందిన ఓ యువకుడు అధికారులకు విన్నవించుకున్నారు. రోడ్లపై మురుగునీరు, వీధి కుక్కల బెడద, అనేక సమస్యల వలయంలో పేరలి గ్రామం ఉందని అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. త్రాగునీరు పచ్చటి రంగులో వస్తున్నాయని ఆ నీరును ప్రజలు తాగితే అనారోగ్య పాలవుతారని అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులను కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు

## సర్ ప్రక్రియలో కీలకమైన ఇంటింటి సర్వే పూర్తి జాగ్రత్తతో నిర్వహించాలి



**గుంటూరు మీతీర్పు :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో కీలకమైన ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో బిఎల్వోలు అత్యంత జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ సి యం సాయి కాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలక్టరేట్లోని వీసీ హాల్ నుండి జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులతో పీజీఆర్ఎస్, జలధార, యోగాంధ్ర , రెవెన్యూ, విబి జీ రామ్ జీ , స్వర్ణ గ్రామ , స్వర్ణ వార్డు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్ ప్రక్రియ లో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో ప్రతి ఓటర్ కు రెండు ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని వాటిని పూర్తిచేసి తిరిగి బి ఎల్ ఓ లకు అందించాల్సి ఉంటుందన్నారు. ఫారాలు తిరిగి అందించని ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో ఉండవని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా రెవిన్యూ పరమైన మ్యూటేషన్, రీ సర్వే సమగ్రంగా నిర్వహించాలన్నారు. అలాగే జలధార పనులను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ లో అర్జీలను ఎస్ఎల్ఏ గడువు మించకుండా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో ఎక్కువమంది రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ , డి ఆర్ ఓ ఖాజావలి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

## యోగాంధ్ర కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి



**బాపట్ల మీతీర్పు :**
యోగాంధ్ర కార్యక్రమాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమాలు, ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీ, గ్రామీణ నీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. యోగా కార్యక్రమాలలో అధికారులు, ప్రజలు ఉత్సాహంతో పాల్గొనాలని కలెక్టర్ చెప్పారు. ముందస్తుగా నిర్దేశించిన మాదిరిగా యోగా పోటీలు నిర్వహించాలన్నారు. ప్రజల ఆరోగ్యం భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సమర్థంగా కార్యక్రమాల నిర్వహణకు అధికారులు ప్రణాళికతో పనిచేయాలన్నారు. ఆరోగ్యాన్ని పెంచే ఈ కార్యక్రమంలో సంతోషంగా ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ప్రజలంతా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం 6:30 నుంచి 7:30 గంటల వరకు యోగాసనాలు జరుగుతాయన్నారు. అధికారులు గణాంకాలు చూపి పనిచేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమాల వేదికలు, ట్రైనర్లను మ్యాపింగ్ చేయాలన్నారు. చెరుకుపల్లి, రేపల్లె మండలాలలో యోగాంధ్ర కార్యక్రమాలు తక్కువగా జరగడంపై ఆరా తీశారు. ప్రజా ఆరోగ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే కుదరదన్నారు. ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓలు, వారి పరిధిలో వ్యక్తిగత క్షేత్ర పర్యటన, పరిశీలన ఉండాలని కలెక్టర్ చెప్పారు. క్షేత్ర పరిశీలన చేసిన ఓటరు వివరాలను వాట్సాప్ ద్వారా కలెక్టర్ కు పంపించాలన్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీ పారదర్శకంగా ఉండాలన్నారు. ఇంటింటా సర్వే ప్రక్రియ నేటికీ మొదలు పెట్టని వారి జాబితా పంపించాలన్నారు. బి ఎల్ వో లు అనారోగ్యంతోనూ, కాన్పుల సెలవులోకి వెళ్లే వారి జాబితాను ఈ ఆఫీస్ ద్వారా పంపాలని ఆదేశించారు. ఆ ప్రాంతంలో కొత్త బిఎల్ఓ లను నియమించాలన్నారు. గ్రామీణ నీటి సరఫరాలో అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సురక్షిత నీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత సదరు అధికారులపై ఉందన్నారు. ప్రతి సురక్షిత నీటి పథకం తప్పనిసరిగా శుద్ధి చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. సమస్యలు ఉత్పన్నమైతే తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ డి చంద్రశేఖర్, డిపిఓ ప్రభాకర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు

## కాలువల అభివృద్ధి పనుల పురోగతిలో జిల్లాకు ప్రథమ స్థానం

**-కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి**



**బాపట్ల మీతీర్పు:**
జలధార జలహారతి తో చేపట్టిన చెరువులు, కాల్వల అభివృద్ధి పనుల పురోగతిలో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జలధార జలహారతి, ఉపాధి హామీ పనుల పురోగతిపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి హైబ్రిడ్ మోడ్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపట్టిన జలధార జలహారతి కార్యక్రమం ద్వారా పంట కాల్వలు, చెరువుల పునరుద్ధరణ పనులు బాపట్ల జిల్లాలో వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి జిల్లాకు ప్రశంసలు అందాయన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది, మండల, జిల్లా స్థాయిలో అధికారుల పర్యవేక్షణతోనే రాష్ట్రం నుంచి ప్రశంసలు అందుకున్నామన్నారు. ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జలధార జలహారతి కార్యక్రమం కింద 2,387 పనులను గుర్తించగా 1,991 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కొల్లూరు మండలంలో ఈ పనులు అధికంగా ఉండడంపై ఆరా తీశారు. 14 గ్రామాలలో పనులు ప్రారంభం కాకపోవడంపై క్షేత్రస్థాయి పరిశీలించి నివేదిక పంపాలన్నారు. వేగంగా పనులు చేపట్టడం, మరో వైపు ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాలో భూగర్భ జలమట్టం సగటున 4.04 మీటర్లకు చేరిందన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఉద్యానవన పంటలు విస్తృతంగా వేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 120 ఎకరాలు ఉద్యాన పంటలు వేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. రెండేళ్ల వయసు ఉన్న మొక్కలు మాత్రమే నాటాలని ఆయన సూచించారు. రహదారుల వెంట, చెరువుల గట్టులు, కాల్వ గట్టులపై మొక్కలు నాటాలని ఆయన చెప్పారు. గ్రామాలలో పేదలకు జీవనోపాధి పెంచాలన్నారు. పేద కుటుంబాలకు ఉపాధి కల్పించడంలో నగరం మండలం వెనుకబాటులో ఉండడంపై కలెక్టర్ నిలదీశారు. రూ.43 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. 10 లక్షల పని దినాల లక్ష్య సాధన వైపు అధికారులు అడుగులు వేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు జాప్యం జరగడానికి వీలు లేదని ఆయన సూచించారు. గృహ నిర్మాణాలకు 90 రోజుల పని దినాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీడి విజయలక్ష్మి, జల వనరులశాఖ ఎస్ఈ గోపీనాథ్, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులు సత్ప్రవర్తనతో మెలగాలి



**బాపట్ల మీతీర్పు :**
చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బైండోవర్ బాండ్ నిబంధనలను ఉల్లంఘించిన మాదిగాని రామచంద్ర కుమార్ ఏ పప్పు పై ఎస్.ఐ ఎం.వెంకటేశ్వర్లు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అతడిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరపరచగా అతడికి 30 రోజుల జైలు శిక్ష, రూ.2,00,000/- నగదు జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా పరిరక్షిస్తూ, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన కర్తవ్యమన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. గతంలో వివిధ నేరాలకు పాల్పడి, భవిష్యత్తులో కూడా నేర ప్రవృత్తిని కొనసాగించే అవకాశం ఉన్న వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచమన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, వారు ఎటువంటి అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సమక్షంలో 'బైండోవర్' చేయడం జరిగిందన్నారు. ఎవరైతే బైండోవర్ నిబంధనలను అతిక్రమిస్తారో, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాండ్ నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే వారికి భారీ మొత్తంలో జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఆ మొత్తాన్ని చెల్లించని పక్షంలో లేదా నేర ప్రవృత్తిని వీడని పక్షంలో వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని, అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించి జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకడబోమని హెచ్చరించారు.07 కేసులలో నిందితుడిగా ఉండి, బైండోవర్ నిబంధనలు అతిక్రమించి, బాపట్ల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారు విధించిన భారీ జరిమానాను సైతం చెల్లించకుండా చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న స్వూవర్టుపురం గ్రామానికి చెందిన మాదిగాని రామచంద్ర కుమార్ ఏ పప్పు ను వెదుళ్ళపల్లి ఎస్సై యమ్.వెంకటేశ్వర్లు అదుపులోకి తీసుకుని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా 30 రోజుల పాటు రిమాండ్ విధించడం జరిగిందన్నారు. జిల్లాను నేరరహితంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చట్టపరమైన చర్యలకు ప్రజలందరూ సహకరించాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు అధికారులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి తెలిపి, శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## అంగన్ వాడీల్లో విజయవంతంగా న్యూట్రీ గార్డెన్ల నిర్వహణ

**-ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లోనూ న్యూట్రి గార్డెన్లు ఏర్పాటు చేయండి**

**-స్వయం సేవా సంఘాల మహిళల**

**ద్వారా కిచెన్ గార్డెన్లు ప్రోత్సహించండి**

**-జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**నరసరావుపేట మీతీర్పు :** జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాల్లో న్యూట్రీ గార్డెన్ల నిర్వహణ విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. ఖాళీ స్థలం అందుబాటులో ఉన్న అంగన్ వాడీ కేంద్రాల్లో కూరగాయలు, ఆకు కూరల పెంపకం చేపట్టి, వాటితో వండిన ఆహారాన్ని అందించే కార్యక్రమం సత్ఫలితాలనిస్తోందన్నారు. ఇదే తరహాలో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్లు నిర్వహించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటూ గ్రామంలో ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్, పట్టణ ప్రాంతాల్లో టెర్రస్ గార్డెన్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. కిచెన్ గార్డెన్లు, టెర్రస్ గార్డెన్లు మహిళలకు ఏటీఎం (ఎనీ టైం మనీ) ల్లాగా పని చేసే విధంగా అభివృద్ధి చేయాలన్నారు. రూ. 1 లక్ష రూపాయల రుణ సహాయంతో అతి తక్కువ ఖర్చుతో నెలకొల్పగలిగే బయో రిసోర్స్ సెంటర్ల సంఖ్య పెంచాలని ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం న్యూట్రీ గార్డెన్ల నిర్వహణపై స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎన్ఎఫ్ పీడీ అమల కుమారి, డీఆర్డీఏ పీడీ ఝాన్సీ రాణి, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డ్వామా పీడీ సిద్ధలింగ మూర్తి, డీపీఓ నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# మా మంచి స్వామి“మల్లి స్వామి”

- మల్లి స్వామి చేయి పెడితే దశ దిశ మరవాల్సిందే
- మల్లి స్వామి ఆశీర్వాదం చేశాడు అంటే కానీ పని అవల్సిందే......
- శ్రీ చెంగాళ్ళమ్మ తల్లి దేవస్థానం పాలకమండలి సభ్యులగా మల్లి స్వామి
- ఓ పక్క వేనాటి ఆశీసులు మరో పక్క తిరుమురు ఆశీసులు
- సూళ్లూరుపేట పట్టణంలో ధైర్యంగా పాత్రికేయుల సమావేశం పెట్టి మరి తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించిన మల్లి స్వామి
- అందరితో మంచిగా వుంటూ అందరి దగ్గర శభాష్ అనిపించుకుంటున్న మల్లి స్వామి



**మీతీర్పు(సూళ్లూరుపేట):** సూళ్లూరుపేట పట్టణంలో మరియు మండలం లో, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కారంచేటి మల్లికార్జున రావు అంటే తెలియని వారు ఉండరు. ముద్దుగా మల్లిస్వామి అని పిలిచుకుంటారు. మల్లెపువ్వు ఎంత సువాసన గా ఉంటుందో మల్లి స్వామి అంత పద్దతి గా వుంటారు. పరమ పవిత్రమైన బ్రాహ్మణ కుటుంబం లో పుట్టి పవిత్రమైన అర్చక వృత్తి లో వుంటూ పది మందికి తన వంతుగా సేవలు ,సహాయసహకారాలను అందిస్తున్నారు మల్లిస్వామి. మల్లిస్వామి అర్చక వృత్తి లో వుండి కష్టం గా ఉంది అంటే నేను వున్నాను అంటూ ముందు ఉండి పూర్తి సహాయసహకారాలు అందిస్తారు మల్లిస్వామి. మల్లిస్వామి చేయి పెట్టి ఆశీర్వాదాలు ఇస్తే ఆ వ్యక్తి దశ దిశా తిరగవాల్సిందే అని భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు. మల్లిస్వామి హస్తవాసి బ్రహ్మదేవుడు హస్తావసే అన్నది భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో అర్చక వృత్తిలో ఉండి, సూళ్లూరుపేట పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో వున్న రామాలయం పూర్తి శిథిలావస్థకు చేరిన విషయం తెలుసుకున్న మల్లిస్వామి, సూళ్లూరుపేట మండలం పట్టణంలో వున్న బ్రహ్మణలను ఏకం చేసి,బ్రాహ్మణ సేవా సంఘము ఏర్పాటు చేసి, రామాలయం నిర్మాణం కు కంకణం కట్టుకుని, బ్రాహ్మణులు మరియు దాతల సహాయకరం తో అంగరంగ వైభవంగా రామాలయం నిర్మించి ఎంతో అట్టహాసంగా భక్తి శ్రద్ధలతో కుంభాభిషేకం పూర్తి చేసి సూళ్లూరుపేట పట్టణ ప్రజలు చేత శభాష్ మల్లిస్వామి అనిపించుకున్నారు మల్లిస్వామి. నేడు రామాలయం కళకళలాడుతూ వుంది. మల్లిస్వామి పట్టుపడితే పట్టువదలని విక్రమార్కుడు లా రాములు వారి ఆస్తులకు సైతం రక్షణ కవచం లా నిలుస్తున్నారు. ఇలా మల్లిస్వామి సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల ముందు మల్లిస్వామి ని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించి, బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన ఓట్లను వేయించే బాధ్యత మల్లిస్వామికి అప్పగించారు. తనకు అప్పగించిన బాధ్యతలను మల్లిస్వామి సమర్ధవంతంగా, ధైర్యంగా పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మరీ తెలుగుదేశం పార్టీకి బ్రాహ్మణ కుటుంబాలు మద్దతు తెలిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.ఇవి అన్ని గుర్తించిన తెలుగుదేశం పార్టీ ,బ్రాహ్మణ కోటలో మల్లిస్వామికి సూళ్లూరుపేట శ్రీ చెంగాళ్ళమ్మ సేవా చేసుకునే అవకాశం కల్పించింది. సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ అగ్రనేత వేనాటి సతీష్ రెడ్డి మరియు కాబోయే శ్రీ చెంగాళ్ళమ్మ పాలకమండలి అధ్యక్షుడు తిరుమురు సుధాకర్ రెడ్డి లు మల్లిస్వామికి బెర్తు ఖరారు చేశారు.ఇలా మల్లి స్వామి, అర్చకులు గా, మరియు ప్రజాసేవ చేస్తూ రాములు వారి సేవకుడిగా,కాబోయే శ్రీ చెంగాళ్ళమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా ముందుకు పోతున్నారు. భవిష్యత్ లో మల్లిస్వామి ఎంతో ఉన్నత స్థాయిలో ఉండాలని భక్తులు ఆశిస్తున్నారు.



## ఈ భవనం కు పన్ను కడుతున్నారా?లేదా

**సూళ్లూరుపేట పట్టణంలో పన్ను కట్టని ఓ కల్యాణ మండపం**

**ప్రభుత్వ ఆదాయానికి గండి**

**కమిషనర్ సారు...... జర పట్టించుకోరా**




**మీతీర్పు(సూళ్లూరుపేట):**
సూళ్లూరుపేట పట్టణంలో షార్ బస్టాండ్ సమీపంలోని,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పక్కన వున్న ఓ కల్యాణ మండపానికి ఏళ్ళు తరబడి సూళ్లూరుపేట మున్సిపాలిటీకి పన్ను చెలించడం లేదు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. సగటు పేదవాడు ఇంటి పన్ను కట్ట కుండా వుంటే నానా యాగీ చేసి ఇబ్బందులు పెట్టె అధికారులు కల్యాణ మండపం విషయంలో ఎందుకు చోద్యం చూస్తున్నట్లు, కల్యాణ మండపం నిర్వాహకులు పై బిల్లు వసూలు చేసే వారికి ఎందుకు అంత ప్రేమ?పట్టణ నడిబొడ్డు లో వున్న ఈ కల్యాణ మండపం అధికారులకు కనిపించడం లేదా?లేకా మున్సిపల్ పన్ను వసూలు చేసే అధికారులు కళ్ళు ఉండి కాబోదుల్లా వ్యవహరిస్తున్నారా. ఇకనైనా ఆ కల్యాణ మండపం నుంచి పన్ను వసూలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ అయినా స్పందించి పన్ను వసూలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి పన్ను వసూలు చేసి ప్రభుత్వ ఆదాయానికి కృషి చేస్తాడో లేకా రాజకీయ వత్తిళ్ళు కు కిమ్మకుంటారో వేచి చూడాల్సిందే.

## డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం




**మీతీర్పు(పాకాల):**
తిరుపతి జిల్లా .పాకాల మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రధానాచార్యులు డా. ఐ. సుజాత సోమవారం తేలిపారు. సోమవారం కళాశాలలో అధ్యాపకులతో కలిసి అడ్మిషన్లకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రస్తుతం కళాశాల నందు B.A, B.Sc, B. com కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని వారు అన్నారు. ఇంటర్ మీడియట్ పాసై వున్నత విద్యను అభ్యసించాలనే విద్యార్థులు అడ్మిషన్ల కోసం కళాశాలలో వెంటనే సంప్రదించాలన్నారు.

# మేత పోరంబోకు ప్రభుత్వ భూమిని మేసినా ప్రభుత్వ అధికారి

- సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాహా
- మరో 30 ఎకరాలను కొట్టేసేందుకు పక్కా స్కెచ్
- కబ్జా కు సహకారాన్ని అందిస్తున్న ఓ వైస్సార్సీపీ నేత
- సర్వే నంబర్ 207 లో వున్న 262.90 ఎకరాలను
  మాయం చేసేందుకు కుట్ర
- ప్రజా ప్రభుత్వం లోను కబ్జాల పర్వం
- అసలు ఉండేది తెలుగుదేశం
- ప్రభుత్వమా?లేకా వైస్సార్సీపీ ప్రభుత్వమా?
- కుట్రకు సహకారాన్ని అందిస్తున్న ఓజిలి మండల అధికారులు
- ఓజిలి మండలం ముమ్మాయపాలెం రెవిన్యూ మాచవరం
- గ్రామంలో మేత పోరంబోకు



**(ప్రభుత్వ భూమిని) ఓ ప్రబుద్ధుడు అయినా ప్రభుత్వ అధికారి మేసి వేస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆయన గారి ఆకలికి ప్రభుత్వ భూమి కనిపించడం తో ప్రభుత్వ భూమిని మేసి ఆకలి తీర్చుకుంటున్నాడు అనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.గతంలో అధికారులు రాజకీయ వతిళ్లు లోనై రాజకీయ నాయకులు అడుగులకు మాడుగుల వత్తె వాళ్ళు. నేడు తరం మారింది కాలం మారింది. రాజకీయ నాయకులను అడ్డం పెట్టుకుని సాక్షాత్తు అధికారులు నేరుగా రంగంలోకి దిగి మెం కబ్జా చేస్తాం మమ్మల్ని అడిగేది ఎవ్వరు అనే రీతిలో వ్యవహరిస్తూ ముందుకు పోతున్నారు. సాక్షాత్తు రెవెన్యూ శాఖ లో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి బరితెగించి మరి ప్రభుత్వ భూమిని అక్రమిస్తే ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తూ వున్నారు అన్నది ప్రజల నుంచి వస్తున్న ఆవేదన వివరాల్లోకి వెళితే.......**

**మీతీర్పు(బ్యూరో):**
ఓజిలి మండలం లోని ముమ్మాయపాలెం రెవెన్యూ పరిధిలో వున్న మాచవరం గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమి (మేత పోరంబోకు) భూమిని ఓ ప్రభుత్వ అధికారి ఎంచక్కా ఆక్రమించి సాగు చేస్తున్న రెవెన్యూ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు అనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. మేత పోరంబోకు భూమిని 20 ఎకరాలను ఆక్రమించి, మరో 30 ఎకరాలను అక్రమిచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుని వున్న ఆ వైపు కన్నెత్తి చూడడానికి అధికారులు భయపడుతున్నారు



మరి.అధికారులు వున్నట్టా లేనట్టా అనే అనుమానాలు ప్రజలు నుంచి ప్రశ్నలు వస్తున్నాయి. ఆ మన శాఖకు చెందిన అధికారేగా పోనీ లే అన్న రీతిలో వ్యవహరిస్తున్నారు రెవెన్యూ అధికారులు. సగటు నిరుపేదవాడు జనాడు జాగా కోసం కాళ్ళు అరిగేలా రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతూ వుంటారు కానీ అధికారులకు కనికరం ఉండదు. కబ్జా చేసే వారికి మాత్రం రెవెన్యూ అధికారులు అండదండలు పుష్కలంగా ఉంటాయి అన్నది ఇక్కడ గమనించవలసిన విషయం. గతంలో ఓ పత్రికలో వార్త వచ్చిన అధికారులు పత్తిపటనట్లు వ్యవహరించడం కొస మెరుపు. ఓ అధికారి ప్రభుత్వ భూమిని అంతా ధైర్యంగా ప్రభుత్వ భూమిని అక్రమించాడు అంటే అధికారులు అండదండలు ఉన్నట్లేనా?ఆ అధికారికి ఎవరి అండదండలు ఉన్నాయి?అధికారులకు తెలిసి జరుగుతుందా?లేకా తెలియకుండా జరుగుతుందా?రెవెన్యూ రికార్డులు మార్పులు అనేది రెవెన్యూ అధికారులు పరిధిలో ఉంటుందా లేదా?ఇలా మాచవరం గ్రామ ప్రజల మనస్సు లో వున్న ప్రశ్నలు. మిగతా కథనం వచ్చే వారం......

Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993